6.3.2 ఆశ్చర్యార్థక వాక్యం 247
6.3.3 ఉభయ సంప్రార్థన వాక్యం 247
6.3.4 సందేహార్థక వాక్యం 248
6.3.5 నిశ్చయార్థక వాక్యం 248
6.3.6 సంబోధనార్థక వాక్యం 248
6.4 అనుకృతి వాక్యం 249
6.4.1 ప్రత్యక్ష అనుకరణం 249
6.4.2 పరోక్ష అనుకరణం 250
6.5 కర్మణ్యర్థకం 251

## అధ్యాయం-7
## 7. జాతీయాలు:సామెతలు (252-259 )

7.0 జాతీయం:నిర్వచనం 252
7.1 శ్రీ రామాయణంలోని జాతీయాలు 252
7.2 సామెతలు:నిర్వచనం 254
7.2.1 శ్రీ రామాయణంలోని సామెతలు 255

## అధ్యాయం-8
## 8. భాషా పరిశోధన-భాషాసంకేతజ్ఞత (260-272)

8.0 అధ్యాయ శీర్షిక:వివరణ 260
8.1 సహజ భాషాసమాకరం-నిర్వచనం 260
8.2 సహజ భాషాసమాకరం-తొలి పరిశోధనలు 261
8.3 భారతదేశంలో భాషాసంకేతజ్ఞ పరిశోధనలు 262
8.4 భాషా సంకేతజ్ఞత-ప్రామాణికత 262
8.5 భాషా సంకేతజ్ఞత:తెలుగు 263

## అధ్యాయం-9
## 9.0 ముగింపు (273-278)

9.1 పరిశోధనలో గమనించిన అంశాల క్రోడీకరణ(అధ్యాయ విభజన ఆధారంగా) 273
9.2 పరిశోధన ఫలితాలు 276

## *10 అనుబంధాలు (279-312)*

## *10.1 వైకృతాలు అనుబంధం-I (279-291)*

*11 క్రియాధాతువులు అనుబంధం-II (292-309)*

11.1 ఆచ్ఛిక సామాన్య ధాతువులు
11.1.1 మొదటి తరగతి
11.1.2 రెండవ తరగతి-అ
11.1.2.1 రెండవ తరగతి-ఆ
11.1.2.2 రెండవ తరగతి-ఇ
11.1.2.3 రెండవ తరగతి-ఈ
11.1.3 మూడవ తరగతి
11.1.4 నాల్గవ తరగతి
11.1.5 ఐదవ తరగతి
11.2 ఆచ్ఛిక సంశ్లిష్ట ధాతువులు
11.3 తత్సమ సంశ్లిష్ట ధాతువులు
11.4 ఆచ్ఛిక సంయుక్త ధాతువులు
11.4.1 రెండంశాల సంయుక్త ధాతువులు
11.5 తత్సమ సంయుక్త ధాతువులు
11.5.1 రెండంశాల తత్సమ సంయుక్త ధాతువులు

*12 పారిభాషిక పదాలు:అర్థ వివరణలు అనుబంధం-III (310-312)*

*ఉపయుక్త గ్రంథసూచి (313-316)*

# కృతజ్ఞత

నా పరిశోధన ప్రథమార్థంలో పర్యవేక్షకులుగా ఉన్న అప్పటి మా శాఖాధ్యక్షులు, ద్రవిడ విశ్వవిద్యాలయ ప్రస్తుత ఉపాధ్యక్షులు ఆచార్య రవ్వా శ్రీహరి గారికీ, తరువాతి పరిశోధనాకాలానికి పర్యవేక్షకులుగా ఉన్న డా. ఎన్.ఎస్.రాజుగారికీ...

సంగణకాత్మక భాషా పరిశోధనలవైపు నా దృష్టిని బలంగా మరల్చి, పరిశోధనా వ్యాస రచనలో అడుగడుగునా సహకరించి, అవసరమైన సహజ భాషా సమాకర వనరులను, గ్రంథాలను స్వేచ్ఛగా వినియోగించుకొనే అవకాశం కల్పించిన గురువులు ఆచార్య. గారపాటి ఉమామహేశ్వరరావుగారికీ, ఆత్మీయతను పంచే వారి కుటుంబ సభ్యులు శ్రీమతి భరణిగారికీ, చిన్నారులు శుభాంగ్, హేమాంగ్‌లకూ...

పరిశోధనావ్యాస రచనకు విలువైన సూచనలను, సమాచారాన్ని, గ్రంథాలను అందించి, తొలిసారిగా కంప్యూటర్‌లో తెలుగును చూపడంద్వారా నా పరిశోధనకు ప్రేరకులుగా నిలిచిన గురువులు ఆచార్య. పరిమి రామనరసింహంగారికీ, వాత్సల్యాన్ని చూపే వారి శ్రీమతి లీలాకుమారిగారికీ...

అడిగిన ప్రతిసారీ భాషా విషయిక చర్చకు అనుమతించి, ఆహ్వానించి, వ్యాస రచనలో నాకు ఉన్న సందేహాలను తీర్చడంతోపాటు, గుణాత్మక మార్పులను సూచించి, భాషా గతి తార్కికతను నా కెరుకపరిచిన గురువులు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారికీ, ఆచార్య చేకూరి రామారావుగారికీ, ఆచార్య కె.కె. రంగనాథాచార్యులుగారికీ ...

భాషాశాస్త్రం పై నా అవగాహనను ఇతోధికంచేసిన గురువులు ఆచార్య పి.ఎస్. సుబ్రహ్మణ్యంగారికీ, ఆచార్య ఎ. ఉషాదేవిగారికీ...

పరిశోధనా వ్యాసంలో ఉపయోగించిన పరిభాషను తెలుగు చేయడంలోనూ, సంస్కృత భాషకు సంబంధించిన సందేహాల నివృత్తిలోనూ సహకరించిన గురువులు డా. కోరాడ సుబ్రహ్మణ్యంగారికీ...

తెలుగు సాహిత్యం పై ఆసక్తిని, భాషాభిలాషను కలిగించిన గురువులు శ్రీ విఠాల రామచంద్ర మూర్తిగారికీ, శ్రీ మల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తిగారికీ, శ్రీ వావిలాల మధుసూదన శర్మగారికీ, డా. శ్రిష్టి లక్ష్మీ కుమార శర్మగారికీ, ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారికీ, ఆచార్య ఆనందరామంగారికీ, ఆచార్య ముదిగొండ వీరభద్రయ్యగారికీ, డా. అరుణ కుమారిగారికీ, డా. శరత్ జ్యోత్స్నారాణిగారికీ, నా పరిశోధనపై ప్రత్యేకాసక్తిని చూపే డా. పి.రాములుగారికీ...

సామగ్రి సేకరణలో నాకు అమితంగా సహకరించిన మా విశ్వవిద్యాలయం గ్రంథాలయ సిబ్బందికీ... తెలుగు, ఉస్మానియా విశ్వవిద్యాలయాల గ్రంథాలయ సిబ్బందికీ... శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథాలయం సిబ్బంది శ్రీమతి ఇందిర, శ్రీమతి విజయ గార్లకూ...

పరిశోధనావ్యాస రచనాకాలంలో నాకు సహకరించిన మా విశ్వవిద్యాలయ అనువర్తిత భాషాశాస్త్ర, అనువాద అధ్యయనాల కేంద్ర కార్యలయ సిబ్బంది శ్రీ. ఎ. అప్పారావుగారికీ, శ్రీ. పి.వి.ఎస్.ఆర్. మూర్తిగారికీ, శ్రీ. ఆనంద్‌గారికీ...

తెలుగుశాఖ కార్యాలయ పాలనా సిబ్బంది శ్రీ. సత్యనారాయణ మూర్తిగారికీ, శ్రీ పరమేశ్వర్, శ్రీ నరసింహ, శ్రీ కిషన్‌లకూ...

మిత్రులందరికీ పేరుపేరునా...

పరిశోధనా కాలానికి ఆర్థిక సహాయాన్ని పొందే అర్హతను కల్పించిన ఆంధ్ర ప్రదేశ్ ప్రాచ్య లిఖిత భండారం (A.P.State Archives) అధికారులకూ...

పరిశోధనా కాలానికి ఆర్థిక సహాయమందించిన యు.జి.సి. వారికీ... హృదయ పూర్వక కృతజ్ఞత తెలియజేసుకొంటున్నాను.

నాకు ఊహ తెలిసినప్పటినుంచీ ప్రతివిషయంలోనూ నాకు పూర్తి స్వేచ్ఛనిస్తూ వచ్చిన పెద్దన్నయ్య దిలీప్ కుమార్, చిన్నన్నయ్య కిరణ్ కుమార్‌లకూ...

పెద్ద వదిన రేవతి, చిన్న వదిన మాధురిలకూ...
చిన్నారులు హిమబిందు, శ్రీ కీర్తిలకూ... మనసారా నా వృద్ధిని కాంక్షించే అమ్మకూ....

...కృతజ్ఞత.

***

# సంకేతాలు:వివరణ

అ.క్రి. = అకర్మక క్రియ

అ.ప్రా. = అల్ప ప్రాణం

అను. = అనుబంధం

ఆం.భా.భూ. = ఆంధ్ర భాషా భూషణము

ఆచ్ఛిక. = ఆచ్ఛిక పరిచ్ఛేదం

ఆది. = ఆది పర్వము

ఉ.పు. = ఉత్తమ పురుష

క. = కన్నడం

కారక. = కారక పరిచ్ఛేదం

కావ్యా.చూ. = కావ్యాలంకార చూడామణి

కాశీ. = కాశీ ఖండము

కు.సం. = కుమార సంభవము

కృదంత. = కృదంత పరిచ్ఛేదము

క్రియా. = క్రియా పరిచ్ఛేదం

చూ. = చూడండి

త. = తమిళం

తత్సమ. = తత్సమ పరిచ్ఛేదం

తద్ధిత. = తద్ధిత పరిచ్ఛేదము

తె.వ్యు. = తెలుగు వ్యుత్పత్తి కోశం

నా. = నాదం

నిర్వ.రామా. = నిర్వచనోత్తర రామాయణము

పు. = పుట

ప్ర.పు. = ప్రథమ పురుష

ప్రౌఢవ్యా. = ప్రౌఢవ్యాకరణము

బాలవ్యా. = బాలవ్యాకరణము

భార. = ఆంధ్ర మహా భారతము

భీమ. = భీమ ఖండం

మ.ప్రా. = మహా ప్రాణం

మ.పు = మధ్యమ పురుష

ముక్త. = ముక్త లక్షణ వివేచము

వాక్య. = వాక్య పరిచ్ఛేదము

శబ్ద. = శబ్ద పరిచ్ఛేదం

శృం.నై. = శృంగార నైషధము

శ్వా. = శ్వాసం

స.క్రి. = సకర్మక క్రియ

సంజ్ఞా. = సంజ్ఞా పరిచ్ఛేదము

సమాస. = సమాస పరిచ్ఛేదం

***

# ప్రవేశిక

## I పరిశోధనాంశ వివరణ

కట్టా వరదరాజు (1630 C.E.) "శ్రీరామాయణం"అనే పేరుతో వాల్మీకి రామాయణాన్ని ద్విపద ఛందస్సులో రచించాడు. తెలుగు సాహిత్యరంగంలో అనేకమంది కవులు రామాయణాన్ని తెనిగించటంవల్ల సాహిత్య చరిత్రకారులు ఆయా కవులపేర్లు వారి రామాయణ గ్రంథ నామానికి ముందుంచి సాహిత్య చరిత్రల్లో రాయటం కనిపిస్తోంది. ప్రస్తుత పరిశోధనకు శీర్షికనుంచడంలో ఈ పద్ధతి గ్రహించబడింది.

తెలుగు శాశనాలపై జరిగిన భాషాపరిశోధను మినహాయిస్తే భాషానుశీలనం జరిగిన తెలుగు రచనలలో చాలావరకూ చంపూకావ్యాలే ఉన్నాయి. ఈ అధ్యయనం ద్విపద ఛందస్సులో రచించిన కావ్యం పై జరిగింది. కాబట్టి రచయితనూ, ఛందస్సునూ ప్రముఖంగా పేర్కొనే ఉద్దేశంతో ఈ అధ్యయనానికి "కట్టా వరదరాజు ద్విపద రామాయణం:భాషాపరిశీలన" అనే శీర్షికనుంచడం జరిగింది. ప్రస్తుత పరిశోధనా వ్యాసంలో కావ్యాన్ని గురించి ప్రస్తావించవలసివచ్చిన సందర్భాలలో మాత్రం ఇది "శ్రీరామాయణం" గానే కనిపిస్తుంది.

## II కవి వంశకాలాదులు-ఇతర రచనలు

వరదరాజు కడప మండలానికి చెందినవాడు. సూర్యవంశ క్షత్రియుడు. కడప మండలంలోని మాధవపురంలో ఇతని తండ్రి హరిదాసరాజు వేయించిన దానశాసనం ఆధారంగా వరదరాజు క్రీ.శ. 1630 ప్రాంతంలో నివశించాడని పరిశోధకులు నిర్ణయించారు. (చూ. శ్రీరామాయణం. బాల. పీఠిక.:XXV) `పరమ భాగవత చరిత్రము', 'శ్రీరంగ మహాత్మ్యము' అనేవి వరదరాజకృత ఇతర రచనలు. వీటిలో 'పరమ భాగవత చరిత్రము'(177) తొలిరచన. 'శ్రీ రంగ మహాత్మ్యము'(189), శ్రీ రామాయణము', అనేవి వరుసగా మలిరచనలు. వీటిలో ఒక్క శ్రీ రామాయణ కావ్యంమాత్రమే పూర్తిగా లభ్యమైంది. తక్కినవి 'గ్రంథ భాగాలు' మత్రమే ఉన్నట్లు, అవి తంజావూరి పుస్తకశాలలో పైన గ్రంథ నామాంతంలో ఉల్లేఖనాలమధ్య సూచించిన సంఖ్యలతో భద్రపరచబడి ఉన్నట్లు శ్రీ నేలటూరి వేంకటరమణయ్యగారు తెలియజేశారు. (చూ. శ్రీరామాయణం. బాల:xxvii, xxix) ఈ 'గ్రంథభాగాలు' ఇప్పటివరకు ముద్రణ పొందలేదు.

## III శ్రీ రామాయణం-రచనారీతి

వరదరాజు ఈ కావ్యాన్ని 'నవరసాలు పిచ్చిలగ, జల్లిమాటలు, అపశబ్దాలు, జజ్జు టల్లికలు, అదుకు పల్కులు, పునరుక్తాలు, కటువులు (కటువైన శబ్దాలు), అర్థ చౌర్యాలు లేకుండా లక్షణ సమ్మతంగా రచించినట్లూ', చవుల విందుగా కపురం వెదచల్లినట్లు, ధ్వనులు, వ్యంగ్యములు, వింతలు వాసనలు, మినుకులు, జిగిబిగిమెరపడు జాతి వార్తలు, ఉపమలు, వర్ణనాంశాలు' మొదలైన గుణాలతో, 'ఒక మాటకన్న వేరొక మాట, ఒక పాదంకన్నా వేరొక పాదం, ఒక దళం కన్నా వేరొక దళం మించునట్లుగా' 'యధా వాల్మీకముగ, రసస్థితుల్ మెఱయు' నట్లుగా రచించినట్లు చెప్పుకొన్నాడు. (చూ. శ్రీ రామాయణం. బాల.:3-6)

వరదరాజుకు ముందు-వెనుక కాలాలలో రామాయణ రచన చేసిన చాలామంది కవులు 'అవాల్మీకాంశాల'ను వారి రామాయణాలలో ప్రవేశపెట్టారు. వరదరాజ రామాయణంలోకూడా అవాల్మీకాంశాలను పరిశోధకులు గుర్తించారు. (చూ.శ్రీరామాయణం.బాల.పీఠిక:xxxviii-xxxxviii)

ఆరు కాండలుగా విభజితమైన శ్రీ రామాయణకావ్యం "అయోధ్యాపుర వర్ణనము" తో ప్రారంభమై "శ్రీ రామ రాజ్యమున సకల ప్రజలు సౌఖ్యమునందుట" అనే మంగళ ఘట్టంతో సమాప్తమవుతుంది.

## IV పరిశోధనకు గ్రహించిన ప్రతి

శ్రీరామాయణం కావ్యానికి మాతృక తంజావూరులోని శ్రీ శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయంలో ఉంది. ఈ గ్రంథానికి ఇప్పటివరకూ లభించిన తాళపత్ర ప్రతి ఇది ఒక్కటే. సంపూర్ణ రామాయణ తాళపత్ర గ్రంథము అనే పేరుతో, క్రమ సంఖ్య51తో ఇది భద్రపరచబడింది. ఈ గ్రంథంలోని బాల, అయోధ్య కాండలు కలిగిన ప్రథమ సంపుటాన్ని 1950లోనూ, అరణ్య, కిష్కింధ కాండలుగల రెండో సంపుటాన్ని 1952లోనూ, ఇదే సంవత్సరంలో సుందరకాండను మూడో సంపుటంగానూ, 1953లో యుద్ధకాండను నాల్గవ సంపుటంగానూ శ్రీ శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయం ముద్రించింది. నాలుగు సంపుటాలుగా 1950-53 సంవత్సరాలమధ్య ముద్రణ పొందిన ఈ పరిష్కృత ప్రతి ఇప్పటివరకూ పునర్ముద్రణ పొందలేదు.

ప్రస్తుత పరిశోధన శ్రీ శరభోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయంవారు 1950-53 మధ్య కాలంలో పరిష్కరింపజేసిన(పరిష్కర్త:నిడుదవోలు వేంకటరావు) పరిష్కృత శ్రీ రామాయణ ముద్రిత ప్రతులపై ఆధారపడి జరిగింది.

ముద్రిత ప్రతిలోని మొత్తం నాలుగు సంపుటాలలో 23,419 ద్విపదలు ఉన్నాయి. (ఈ సంఖ్య 23,170గా చతుర్థ సంపుటి పీఠికలో (చూ. శ్రీరామాయణం. 1953. చతుర్థ సంపుటం.:12) పేర్కొనటం జరిగింది.) విషయ/ఘట్ట వివరణకు 1నుంచి3పంక్తులకు మించని గద్యం 733 చోట్ల ఉంది. వాల్మీకి రామాయణంలోని 24,000 శ్లోకాలకు శ్రీరామాయణంలోని ద్విపదలు ఇంచుమించు సరిసాటి. అందుకే ఈ కావ్యాన్ని గూర్చి "ద్విపద వాఙ్మయ శాఖలో గ్రంథ పరిమాణమున దీనిని మించిన గ్రంథము లేదు." అని నాగయ్య(1967:154) పేర్కొన్నారు.

## V శ్రీరామాయణేతర ద్విపద రామాయణాలు

కట్టా వరదరాజు(1630) రామాయణానికి పూర్వం ద్విపద ఛందస్సులో గోన బుద్ధారెడ్డి (1240) 'రంగనాథ రామాయణం', కాచవిభుడు, విఠల నాథుడు (13వ శతాబ్ది) అనే సోదర జంట కవులు 'ఉత్తర రామాయణం', అన్నమాచార్యుడు (15వ శతాబ్ది) 'అన్నమాచార్య "రామాయణము"' రచించారు.

వరదరాజు తర్వాత ద్విపదలో రామాయణాన్ని రాసిన వారిలో గణపవరపు వేంకటకవి (బాలరామాయణం(అలభ్యం. 1673)), చేడ రాఘవరెడ్డి (రామాయణము.(అముద్రితం. 1735)) ముఖ్యులు. (చూ. నాగయ్య, 1967:188, 189)

## VI కట్టావరదరాజు(రచనల)పై జరిగిన ఇతర పరిశోధనలు

కట్టా వరదరాజు (రచనల)పై ఇంతవరకూ ఐదుగురు పరిశోధకులు పరిశోధన చేశారు. వీరిలో ఇద్దరు తమ సిద్ధాంత వ్యాసాలను పిహెచ్.డి పట్టంకోసం 1991వ సంవత్సరంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమర్పించారు.

కట్టావరదరాజును, అతని కృతులు, వంశాదికాలను గూర్చి పరిశోధించి రాజకవిగా తొలుత తెలుగు వారికి పరిచయంచేసినవారు మానవల్లి రామకృష్ణకవిగారు. ఈయన 1909-10సంవత్సరం మొదటి సంవత్సరాది సంచికలో ప్రచురించిన "ఆంధ్రరాజకవులు" అనే పరిశోధనాత్మక వ్యాసంలో ఈ విశేషాలను వివరించారు.

కట్టావరదరాజు వంశ కాలాదులనుగూర్చి మానవల్లి రామకృష్ణకవిగారు "ఆంధ్రరాజ కవులు " లో వెలువరించిన అభిప్రాయాలతో విభేదిస్తూ నేలటూరి వేంకట రమణయ్యగారు శాసన ప్రమాణాలను చూపారని శ్రీరామాయణం గ్రంథ పరిష్కర్త నిడుదవోలు వేంకటరావుగారు

వివరించారు. (చూ. శ్రీరామాయణం. ప్రథమ సం.:XXV)

నిడుదవోలు వేంకటరావుగారు నాలుగు సంపుటాలుగా వెలువడిన శ్రీరామాయణం కావ్యానికి పరిష్క ర్తగా వ్యవహరించారు.

టి. గురుస్వామి సెట్టి "కట్టా వరదరాజు సాహిత్యాను శీలనం" అన్న అంశాన్ని గ్రహించి డా. జె.వి. సుబ్బారాయుడుగారి పర్యవేక్షణలో పరిశోధన చేశారు. కె. వెంకటరమణ "కట్టా వరదరాజు ద్విపద రామాయణం:ఒక పరిశీలన" అనే అంశాన్ని గ్రహించి ఆచార్య. జె. కృష్ణమూర్తిగారి పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ రెండు అముద్రిత పిహెచ్.డి. సిద్ధాంత వ్యాస ప్రతులు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో వరుసగా 894.8131109.G969, 894.81312V558 అనే కేటలాగు సంఖ్యలతో ఉన్నాయి.

గురుస్వామి సెట్టిగారి సిద్ధాంత వ్యాసంలో ఆరు ప్రకరణాలున్నాయి. మొదటి ప్రకరణంలో శ్రీమద్రామాయణ వైభవాన్నీ, రెండో ప్రకరణంలో తెలుగు సాహిత్యంలో రామకథ, ద్విపద కవిత్వం, ద్విపద రామాయణాలు-వరదరాజ రామాయణం అన్న అంశాలనూ, తృతీయ ప్రకరణంలో మూలభిన్న కల్పనల ఔచిత్యాన్నీ, చతుర్థ ప్రకరణంలో వరదరాజు వర్ణనా విధానాన్ని, రస పోషణనూ, నాటకీయ రచననూ, పంచమ ప్రకరణంలో ద్విపదరామాయణాల్లో వరదరాజ రామాయణం స్థానాన్నీ నిరూపించారు.

వేంకట రమణగారి సిద్ధాంత వ్యాసంలో అధ్యాయం, ప్రకరణం ఇత్యాది విభజన లేదు. క్రమసంఖ్య ఆధారంగా ఈ సిద్ధాంత వ్యాసాన్ని ఆరు భాగాలుగా విభజించవచ్చు. మొదటి భాగంలో ద్విపద ఛందస్సు, ఉత్పత్తి, వికాస-పరిణామాలు, ద్విపద కావ్య పరిణామాలూ, ద్విపద రామాయణాలనూ గురించిన చర్చ ఉంది. రెండో భాగంలో కవి జీవితవిశేషాలు, కృతుల సమీక్ష ఉంది. మూడో భాగంలో వరదరాజు రామాయణం-రంగనాథ రామాయణాల తులనాత్మక పరిశీలన ఉంది. నాలుగో భాగంలో వరదరాజు కవితా వైశిష్ట్యాన్ని నిరూపించారు. ఐదో భాగం వరదరాజు కాలంనాటి సామాజిక స్థితిగతుల అవలోకనంకోసం ఉద్దేశించింది. ఆరో భాగంలో రామాయణంలోని సామెతలు, జాతీయాలు, లోకోక్తులు, శబ్దవిశేషాలు, ఛందోవిశేషాలు, యతులు, ప్రాసలు అన్న ఉప విభాగాలున్నాయి.

గురుస్వామి సెట్టిగారి సిద్ధాంత వ్యాసంలో భాషాంశాల ప్రసక్తిలేదు.

వేంకట రమణగారి సిద్దాంతవ్యాసంలో భాషాంశాల చర్చ ఒక అధ్యాయంలో ఉంది.

## VII. వర్ణనాత్మక వ్యాకరణరంగంలో ఇంతవరకూ జరిగిన కృషి

క్రీ.పూ. 200-క్రీ.శ.1100ల మధ్య కాలంలోని, తెలుగు శాసన భాషకు బూదరాజు రాధాకృష్ణ క్రీ.శ.1100-1599ల మధ్య కాలంలోని తెలుగు శాసన భాషకు ఎం. కందప్పచెట్టి, క్రీ.శ.1600-1899ల మధ్య కాలంలోని తెలుగు శాసన భాషకు కె.కె. రంగనాథాచార్యులు (చారిత్రక) వర్ణనాత్మక వ్యాకరణాలు రచించారు. కావ్యాలలోని భాషపై కూడా ఇటువంటి పరిశోధన జరిగింది. ఆంధ్ర మహా భారతంలోని నన్నయ భాషకు కె. నాగభూషణరావు, నన్నెచోడుని కుమార సంభవంలోని భాషకు ఎల్. బసవ శంకరరావు, శ్రీనాథుని కృతులలోని భాషకు ఎన్. అనంతరామ శాస్త్రి, ఆంధ్ర మహా భాగవతంలో పోతన తెనిగించిన భాగానికి వై. ఆదెప్ప, తిక్కన కృత నిర్వచనోత్తర రామాయణంలోని భాషకు ఎన్. వెంకటేశ్వరరావు, అయ్యలరాజు నారాయణామాత్యుడు రచించిన హంసవింశతి కావ్యంలోని భాషకు కె. బాలకృష్ణ వర్ణనాత్మక వ్యాకరణాలు రచించారు.

## VIII పరిశోధనావశ్యకత-రచనా పద్ధతి-లక్ష్యం

చారిత్రక గమనంలో ఆయా కవుల రచనల్లో "భాష" పొందిన పరిణామ వికాసాలను అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతో ఉంది. భాషా పరిశోధకులు తరచుగా ప్రస్తావించే 'చారిత్రక వ్యాకరణం (Historical Grammar)' 'సమగ్ర నిఘంటువు (Comprehensive Dictionary)', `పదప్రయోగ పట్టికలు (Concordance)' లేని కొరతను ఇటువంటి అధ్యయనాలు చాలావరకు తీరుస్తాయి. వీటితోపాటు ఒక నిర్దిష్ట కాలానికి సంబంధించిన భాషా ప్రయోగరీతిని శాస్త్రీయ పద్ధతిలో నిరూపించే క్రమంలో తెలుగు భాష క్రమ వికాసాన్ని నిరూపించవచ్చు.

ప్రస్తుత పరిశోధనా వ్యాసంలో 1. వర్ణవిజ్ఞానం, 2. సంధి విజ్ఞానం, 3. నామరూప విజ్ఞానం, 4. క్రియారూప విజ్ఞానం, 5. పదకల్పకావ్యయాలు, 6. వాక్య విజ్ఞానం, 7. జాతీయాలు, సామెతలు, 8. భాషాపరిశోధన-భాషా సంకేతజ్ఞత, 9. ముగింపు అనే తొమ్మిది అధ్యాయాలు, మూడు అనుబంధాలు ఉన్నాయి. వీటి రచనలో కింది పద్ధతి అవలంబించబడింది.

పరిశోధనావ్యాసంలో బాల, అయోధ్య, అరణ్య, కిష్కింధ, సుందర, యుద్ధ కాండలకు; సౌలభ్యం కోసం వరుసగా 1, 2, 3, 4, 5, 6 అనే సంఖ్యలను గుర్తులుగా సూచించడమైంది. వీటి తరువాత "కోలన్"(:) గుర్తుతో ద్విపదపాద పంక్తులను సూచించే సంఖ్యలు వేరుచేయబడ్డాయి. పరిశోధనావ్యాసంలో ఉదాహరణ తర్వాత 1:20 వంటి సంఖ్య కనిపించినపుడు ఆ ఉదాహరణ బాలకాండలోని 20 పంక్తినుంచి ఉద్ధరించబడిందని గ్రహించాలి.

చదివేటప్పుడు అర్థావగాహనకు ఆటంకం కలగకుండా ఉండేందుకు 'పాద సూచి (foot notes)' ల సంఖ్యను చాలావరకు తగ్గించి ఆ వివరణలను పరిశోధనా వ్యాసంలోనే కుండలీకరణాల మధ్య చూపడం జరిగింది.

సమగ్ర భాషావయవ పరిశీలన, శాస్త్ర సంక్షిప్తత, నిర్దుష్టత సాధించడానికి సంగణకాత్మక విశ్లేషణ పద్ధతులు (computational analysis) ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దీనికి సంబంధించిన విపులమైన చర్చ ఎనిమిదో అధ్యాయం (భాషా పరిశోధన-భాషా సంకేతజ్ఞత (Language Research-Language Technology))లో ఉంది.

కట్టా వరదరాజు రచించిన "శ్రీరామాయణం"లోని భాషను వర్ణనాత్మక భాషాశాస్త్ర పద్ధతిలో భాషా సంకేతజ్ఞత (Language Technology) ఆధారంగా అధ్యయనం చేయటం, ఇటువంటి పరిశోధనకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగ పడుతున్న తీరును నిరూపించడం ఈ అధ్యయనంయొక్క ప్రధాన లక్ష్యాలు.

* * *

# 1 వర్ణవిజ్ఞానం (PHONOLOGY)

## 1.0 వర్ణవ్యవస్థ:

కట్టావరదరాజు రచించిన శ్రీరామాయణం కావ్యభాషలో కింద సూచించిన విధంగా వ్యంజనాలను, స్వరాలను గుర్తించవచ్చు. వీటిలో వ్యంజనాలు36, స్వరాలు11.

## 1.1 వ్యంజనాలు

| | ఓష్ఠ్యాలు | | దంత్యాలు | | దంత మూలీయాలు | | మూర్ధన్యాలు | | అగ్ర తాలవ్యాలు | | తాలవ్యాలు | | జిహ్వామూల హను మూలీయాలు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | శ్వా. | నా. | శ్వా. | నా. | శ్వా. | నా. | శ్వా. | నా. | శ్వా. | నా. | శ్వా. | నా. | శ్వా. | నా. |
| స్పర్శాలు అ. ప్రా. | ప | బ | త | ద | | | ట | డ | | | | | క | గ |
| స్పర్శాలు మ. ప్రా. | ఫ | భ | థ | ధ | | | ఠ | ఢ | | | | | ఖ | ఘ |
| స్పర్శోష్మాలు అ. ప్రా. | | | | | | | | | చ | జ | చ | జ | | |
| స్పర్శోష్మాలు మ. ప్రా. | | | | | | | | | | | ఛ | ఝ | | |
| అనునాసికాలు | | మ | | న | | | | ణ | | | | | | ఙ |
| ఊష్మాలు | | | స | | ష | | శ | | | హ | | | | |
| పార్శ్వికాలు | | | | | | ల | | ళ | | | | | | |
| తాడితాలు | | | | | | ర | | | | | | | | |
| కంపితాలు | | | | | | | | ఱ | | | | | | |
| అంతస్థాలు | | వ | | | | | | | | య | | | | |

శ్వా=శ్వాసం. నా=నాదం. అ.ప్రా.=అల్పప్రాణం. మ.ప్రా.=మహాప్రాణం.